www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 5 జులై 2025



6న సబ్ జూనియర్ బాక్సింగ్ పోటీలు

ప్రజాశక్తి-పిఠాపురం

ఈ నెల 6న ఆదివారం పిఠాపురంలో జిల్లా స్థాయి సబ్ జూనియర్ బాక్సింగ్ పోటీలు నిర్వహించనున్నట్టు ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.లక్ష్మణరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలు కాకినాడ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్ ఆర్ బి హెచ్ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాలబాలికలకు పోటీలు నిర్వహిస్తామన్నారు. ఈ పోటీల్లో పాల్గొనేవారు 2011- 2012లో పుట్టిన వారై ఉండాలని, ఆధార్ కార్డు, జనన ధ్రువపత్రం జిరాక్స్, ఆధార్ కార్డు అనుసంధానమైన మొబైల్ నెంబరు తీసుకురావాలన్నారు. ఈ పోటీల్లో కాకినాడ జిల్లా క్రీడాకారులు మాత్రమే పాల్గొవాలని మరిన్ని వివరములకు 9989001162లో సంప్రదించాలని తెలిపారు.

డిజిటల్ బోధనా విధానం అవసరం

జెఎన్‌టియుకె ఛాన్సలర్ నజీర్

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

సరికొత్త బోధనా పద్ధతులతో డిజిటల్ ప్లాట్‌ఫామ్స్‌ను ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని రాష్ట్ర గవర్నర్, జెఎన్‌టియుకె కులపతి ఎస్.అబ్దుల్ నజీర్ సూచించారు. జెఎన్‌టియుకె 11వ స్నాతకోత్సవం శుక్రవారం యూనివర్శిటీ అలూమ్ని ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో గవర్నర్ అబ్దుల్ నజీర్ పిహెచ్‌డి అవార్డు గ్రహీతలు, బంగారు పతకాలు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన పరిశోధకులను, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ యువత ధైర్యంగా, విభిన్నంగా ఆలోచించాలని పిలుపునిచ్చారు. సమస్యలను ఎదుర్కొని విజయబావుటా ఎగురవేయాలన్నారు. 2026 నాటికి క్వాంటమ్ కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సుస్థిరమైన సాంకేతికతలను సమగ్రపర్చి నేషనల్ క్వాంటమ్ మిషన్ కింద భారతదేశంలోనే పూర్తిస్థాయి స్టాక్ క్వాంటమ్ వ్యాలీని స్థాపించనుందన్నారు. క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు ద్వారా అమరావతిలో ఆవిష్కరణలు, ఉన్నతస్థాయి ఉపాధి, పర్యావరణ స్థిరత్వాన్ని పెంపొందించేందుకు అవకాశం లభిస్తుందన్నారు. ఈ ప్రాజెక్ట్ క్వాంటమ్ కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సెమీ కండక్టర్ పరిశోధన, రక్షణ ఆవిష్కరణలను ఏకీకృతం చేయడంతో పాటు మెరుగైన ఉపాధి అవకాశాలను, సాంకేతిక సామర్థ్యాన్ని పెంపొందిస్తుందన్నారు. రాష్ట్రాన్ని క్వాంటమ్, డీప్ టెక్నాలజీ పురోగతిలో ఆసియాలోనే ముందంజలో ఉంచుతుందన్నారు. క్వాంటమ్ వ్యాలీ ప్రాజెక్ట్ ద్వారా సౌర, పవన, జలశక్తి వనరులను సమర్థవంతంగా ఉపయోగించి అమరావతి నగరం పూర్తిగా పునరుత్పాదక శక్తితో నడిచే ప్రపంచంలోనే మొట్టమొదటి నగరంగా అవతరించనుందన్నారు. విద్యార్థులు సమాజం నుండి ఏం లబ్ధి పొందుతారో దాన్ని దృష్టిలో ఉంచుకుని తిరిగి సమాజాభివద్ధికి తోడ్పడాలని సూచించారు. కష్టపడేతత్వం, పట్టుదల, నిర్దేశిత లక్ష్యాలతో ముందుకు సాగితే విజయం దానంతట అదే వస్తుందన్నారు. యూనివర్సిటీ విసి ప్రొఫెసర్ సిఎస్ఆర్‌కె.ప్రసాద్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయాలను ప్రపంచవ్యాప్తంగా పోటీతత్వంతో తీర్చిదిద్దాలని, మార్పులు చేయడంలో ధైర్యం, ధృఢ నిశ్చయం, పెద్ద కలలు కనే సాహసం, సాంకేతిక కార్యకలాపాలలో లోతైన పరివర్తనకు ధైర్యం అవసరమని పట్టభద్రులకు సూచించారు. పరిశోధన కోసం నూతన కోణాలను అవలంబి ంచాలని, సమాజ శ్రేయస్సు కోసం పరిశోధనా ప్రాజెక్టులను చేపట్టాలని కోరారు. అనంతరం గవర్నర్‌ను ఘనంగా సత్కరించి మెమెంటోను బహూకరించారు.


జెఎన్‌టియుకె స్నాతకోత్సవంలో పాల్గొన్న గవర్నర్, ఛాన్సలర్ అబ్దుల్ నజీర్

బంగారు పతకాలు, అవార్డుల ప్రదానం

ఈ స్నాతకోత్సవంలో రీసెర్చ్ స్కాలర్స్‌కు పిహెచ్‌డి అవార్డులు, ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బంగారు పతకాలు, ఎండోమెంట్ అవార్డులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్.షాన్‌మోహన్, ఎంఎల్‌సి కర్రి పద్మశ్రీ, రాజ్ భవన్ అధికారులు, జెఎన్టియుకె పాలక మండలి సభ్యులు, రెక్టార్ ప్రొఫెసర్ కెవి.రమణ, ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.రవీంద్రనాథ్, ఒఎస్ ప్రొఫెసర్ డి.కోటేశ్వరరావు, అనుబంధ కళాశాలల ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.

గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్‌కు ఘన స్వాగతం

కాకినాడ జెఎన్‌టియు 11వ స్నాత్సకోత్సవంలో పాల్గొనేందుకు శుక్రవారం విజయవాడ గన్నవరం ఎయిర్ పోర్ట్ నుంచి కాకినాడ చేరుకున్న రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్‌కు కాకినాడ పోలీసు పరేడ్ మైదానంలో అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి, ఎస్‌పి జి.బింధుమాధవ్, కాకినాడ కమిషనర్ భావన, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, ఎంపీ సానా సతీష్ బాబు, ఎంఎల్‌సిలు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం, జెఎన్‌టియుకె విసి డాక్టర్ సిఎస్ఆర్‌కె.ప్రసాద్, కాకినాడ సిటీ ఎంఎల్ఎ వనమాడి కొండబాబు, కాకినాడ రూరల్ ఎంఎల్ఎ పంతం నానాజీ, రాష్ట్ర రెడ్ క్రాస్ చైర్మన్ వైడి.రామారావు, ఎఎస్‌పి మానిష్ పాటిల్ దేవరాజ్, ట్రైనీ కలెక్టర్ మనీషా, కాకినాడ ఆర్‌డిఒ ఎస్.మల్లి బాబు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన జెఎన్‌టియు అతిథి గృహానికి చేరుకున్నారు.

గృహ ప్రవేశాలకు ఏర్పాట్లు చేయాలి

ప్రజాశక్తి-పెద్దాపురం

జిల్లాలో ప్రభుత్వ లేఔట్లలో ఇళ్ల నిర్మాణాలు పూర్తయిన 3 లక్షల గృహప్రవేశాలు నిర్వహించడానికి హౌసింగ్ అధికారులు, సిబ్బంది రంగం సిద్ధం చేయాలని గహ నిర్మాణ శాఖ పీడి ఎన్‌వివి.సత్యనారాయణ అన్నారు. శుక్రవారం స్థానిక మండల కార్యాలయంలో ఎంపిడిఒ డి.శ్రీలలిత అధ్యక్షతన హౌసింగ్ అధికారులు సిబ్బంది జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణ పరిధిలో సూరంపాలెం లేఅవుట్, మండల పరిధిలో జి.రాగంపేట, వడ్లమూరు, జె.తిమ్మాపురం, ఆర్‌బి.కొత్తూరులో ప్రభుత్వ లే అవుట్‌లలో ఈ మేరకు గృహ నిర్మాణాలు పూర్తి చేసి గృహప్రవేశాలకు సిద్ధం చేయాలన్నారు. ఈ సమావేశంలో హౌసింగ్ అర్బన్ ఎఇ ఒగ్గు శ్రీనివాస్, రూరల్ ఎఇ ఎ.ప్రసాద్, వర్క్ ఇన్‌స్పెక్టర్లు శ్రీరాములు, లక్ష్మణ్, ఈశ్వరుడు పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న హౌసింగ్ పీడీ సత్యనారాయణ

పారిశుధ్యంపై అవగాహన కల్పించాలి

ప్రజాశక్తి-కాజులూరు

పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా పరిషత్ సిఇఒ అధికారి వి.లక్ష్మణరావు తెలిపారు. శుక్రవారం మండలంలోని గొల్లపాలెంలో పారిశుధ్య పనులు పరిశీలించి గ్రామస్తులకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సిఇఒ లక్ష్మణరావు గొల్లపాలెం గ్రామపంచాయతీ చీకట్లవారి పేటలో పరిసర ప్రాంతాలలో ఇంటింటికీ చెత్త సేకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆ ప్రాంత ప్రజలు, గ్రామస్తులతో తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి ఇవ్వమని, ఈ విధంగా చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా గొల్లపాలెం గ్రామపంచాయతీలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ జె.రాంబాబు, పంచాయతీ కార్యదర్శి రవి ప్రసాద్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


కెజెఎల్ గొల్లపాలెంలో గ్రామస్తులతో మాట్లాడుతున్న సిఇఒ

మాజీ సిఎం రోశయ్యకు ఘన నివాళి

ప్రజాశక్తి పిఠాపురం, జగ్గంపేట

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 92వ జయంతిని మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు కేతవరపు సత్య యేసు కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని స్థానిక రామకృష్ణ కల్యాణ మండపంలో రోశయ్య చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆర్థిక శాఖ మంత్రిగా, ముఖ్యమంత్రిగా విపత్కర పరిస్థితుల్లో పని చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత రోశయ్యదన్నారు. ఆర్యవైశ్యుల అభివృద్ధి కోసం రాష్ట్ర శ్రేయస్సు, అభివద్ధి కోసం నిరంతరం పాటుపడిన వ్యక్తి రోశయ్య అన్నారు. త్వరలోనే రోశయ్య విగ్రహం ఏర్పాటు చేయనున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు రాంబాబు, దత్తు, లక్ష్మీనారాయణ, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ నాయకులు గుప్తా, సురేష్, ప్రకాష్, ప్రసాద్, ప్రభాకర్ రావు గణేష్ పాల్గొన్నారు.

జగ్గంపేట స్థానిక ఆర్యవైశ్య సేవా సంఘం ఆధ్వర్యంలో కల్యాణ మండపం వద్ద మాజీ ముఖ్యమంత్రి కె.రోశయ్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుతగా రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు మాటాడుతూ రాజకీయ నాయకుడిగా అన్ని పార్టీల, అన్ని వర్గాల నాయకుల ఆదరాభిమానాలు చూరగొన్న గొప్ప నేత రోశయ్య అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పద్మ ఇండస్ట్రీస్ అధినేత కంచర్ల శ్రీనివాస్, వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ మానేపల్లి బంగారాజు, వి నాగసత్య, కంచర్ల బాబు, నమశ్శివాయ, వీర్రాజు గుప్తా, పొట్టి రాజేష్, రామానుజ, తాతబాబు, సాయిబాబు, బోండా నూకబాబు, ఆర్యవైశ్య సేవా సభ్యులు పాల్గొన్నారు.

సమస్యలపై ఆర్‌టిసి ఉద్యోగుల ధర్నా

ప్రజాశక్తి-ఏలేశ్వరం

తమ సమస్యలు పరిష్కరించాలని ఆర్‌టిసి ఎంప్లాయిస్ యూనియన్ పిలుపు మేరకు ఏలేశ్వరంలో కార్మికులు శుక్రవారం గేట్ ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా కార్యదర్శి పెండెం సత్యానందం మాట్లాడుతూ 11వ పిఆర్‌సి బకాయిలు చెల్లించాలని, 12వ పిఆర్‌సిని నియమించాలని, ఉద్యోగ భద్రత సర్కిల్ 1/2019ను పకడ్బందీగా అమలు చేయాలని, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఫ్రీ బస్ పథకాన్ని ప్రభుత్వం తీసుకొస్తున్నందున అదనంగా 3,000 బస్సులు సమకూర్చి పదివేల మంది నూతన ఉద్యోగులను రిక్రూట్ చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంఆర్.కృష్ణ, డిపో అధ్యక్షుడు నాని బాబు, సిసిఎస్ డెలికేట్ ఊబ నల్లయ్య, ఎన్‌వి.రావు, గ్యారేజీ చలం, ప్రసాద్, ఎల్‌విఎస్.నారాయణ, డిఎస్.విజయ, సిహెచ్‌వి.లక్ష్మి, శ్యామల, జ్యోతి కార్మికులు ఉన్నారు.

నేడు మంత్రి సుభాష్ పర్యటన

ప్రజాశక్తి-కాజులూరు

రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కాజులూరు మండలంలోని పలు గ్రామాల్లో పర్యటిస్తారని టిడిపి మండల అధ్యక్షులు చవ్వాకుల నారాయణమూర్తి తెలిపారు. మండలంలోని కోలంక, పల్లిపాలెం, నామవానిపాలెం గ్రామాల్లో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొంటారని ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, భాజపా పార్టీ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

నేడు 'బాబు ష్యూరిటీ.. మోసం గ్యారంటీ'

ప్రజాశక్తి-కాజులూరు

రామచంద్రపురం మండలం వెంకటాయపాలెం మాధవానంద ఫంక్షన్ హాల్లో శనివారం బాబూ ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు వైసిపి మండల అధ్యక్షుడు పిల్లి కృష్ణమూర్తి ఒక ప్రకటనలో కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పార్టీ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గి రెడ్డి, రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్, రామచంద్రపురం ఇన్‌ఛార్జి పిల్లి సూర్య ప్రకాష్ పాల్గొంటారని తెలిపారు.

7న గురుకుల ప్రవేశానికి పరీక్ష

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక సుధా కాలనీలోని మహాత్మా జ్యోతీరావు పూలే గురుకుల పాఠశాలలో 5, 6, 7, 8, 9 తరగతులలో ఖాళీల భర్తీ కోసం ఈ నెల 7న పరీక్ష నిర్వహిస్తున్నట్టు ప్రిన్సిపల్ ఎర్నెస్ట్ సికెపి ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 9:30 గంటలకు పరీక్ష ప్రారంభమవుతుందని తెలిపారు. అభ్యర్థులు సకాలంలో పరీక్షకు హాజరు కావాలన్నారు.

కార్టూ'నిజం'



మన్యం వీరుడు అల్లూరికి ఘన నివాళి

సామర్లకోట బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని జిల్లావ్యాప్తంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయనకు ఘనంగా నివాళు ర్పించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

సామర్లకోట బళ్ల మార్కెట్ సెంటర్‌లో అల్లూరి విగ్రహానికి సిపిఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ ఆజాదీ కోసం అలుపెరగని పోరాటం చేసిన అల్లూరి సీతారామరాజును యువత ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపు ఇచ్చారు. ప్రజాసంఘాల నాయకులు కరణం గోవిందరాజు, బాలం శ్రీనివాస్, తుంపాల శ్రీనివాస్, బాలం హరి, చల్లా మహేష్, బాలం సత్తిబాబు, సానిపల్లి హరిబాబు ఈ కార్యక్రమంలో సైపిరెడ్డి యువరాజు పాల్గొన్నారు. పిఆర్ డిగ్రీ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చిట్టూరి సాహిత్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఆంజనేయులు, టి.రాజా, యుటిఎఫ్ నాయకులు గోవిందరాజులు పాల్గొన్నారు. జగన్నాథపురంలోని అన్నవరం సత్యవతీ దేవి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో చరిత్ర శాఖ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.అనంతలక్ష్మి, డాక్టర్ ఎం.సువర్చల, ఎం.వసంత లక్ష్మి హాజరయ్యారు. జిజిహెచ్‌లో కె.సత్తిరాజు, ఎ.గోపాలకృష్ణ నివాళులర్పించారు. జిజిహెచ్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు పలివెల వీరబాబు పాల్గొన్నారు.

కాకినాడ రూరల్ నాగమల్లితోట జంక్షన్ వద్ద గల అల్లూరి సీతారామరాజు విగ్రహానికి జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు, ఎంఎల్‌సిలు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం పూలమాలలు వేసి ఘనంగా నివాళ లర్పించారు. టిడిడబ్ల్యుఒ ఎన్.నాగమల్లేశ్వర రావు, సెట్రాజ్ సిఇఒ మల్లికార్జునరావు పాల్గొన్నారు. వలసపాకల సుందరయ్య కాలనీలో సిఐటియు కాకినాడ రూరల్ కన్వీనర్ టి.రాజా, అంబటి రామకృష్ణ, నూకరాజు, సింహాద్రి, రాంబాబు, పంతాడి నూకరాజు, సింహాద్రి, రామకష్ణ, సాల్మన్ రాజు, నీలయ్య, చంద్రశేఖర్, అప్పలరాజు, నాగేంద్ర, సత్యనారాయణ పాల్గొన్నారు. తూరంగి అల్లూరి సీతారామరాజు కాలనీలో అల్లూరి విగ్రహానికి చింతపల్లి అజయ్ కుమార్, జోగా అప్పారావు, తేజ, వీరబాబు, నరసింహమూర్తి, చిట్టిమేను భవానీ, ప్రసాద్, మంగా లక్ష్మి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కాజులూరు నామవానిపాలెంలో సర్పంచ్ భూపతిరాజు సూర్యనారాయణ రాజు, కాజులూరు, గొల్లపాలెం, జగన్నాథగిరి, కోలంక, దుగ్గుదుర్రులో నివాళులరిపంచారు. దాట్ల విజయ గోపాలరాజు, సలాది పుష్పవతి, యాళ్ల చంద్రశేఖర్, దంతులూరి వంశీ పాల్గొన్నారు

పెద్దాపురం వరహాలయ్యపేటలోని అల్లూరి విగ్రహానికి సిపిఎం నాయకులు సిరపరపు శ్రీనివాస్, రొంగల సుబ్బలక్ష్మి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి డి.క్రాంతికుమార్, సత్యనారాయణ, కృష్ణ, రాంబాబు, వీర్రాజు, వడ్డి సత్యనారాయణ, గడిగట్ల సత్తిబాబు, బంగారు రాజు, గూనూరి వెంకటరమణ పాల్గొన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి జిన.ప్రభాకర వర్మ అల్లూరి జయంతి సందర్భంగా చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. లతిక, ఆర్యా లోకేష్, అశ్వినీదత్, పి.కార్తీక్, ఎం.రాముడు, భార్గవి, హేమంత్ సాయి, ఎం.హాసిని, ఆర్.వేణు కార్తీక్ పాల్గొన్నారు.

గొల్లప్రోలు ప్రభుత్వ కాలేజీలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ వెంకట్రావు, లెక్చరర్ నీతిపూడి, వర్షిణి, వడ్డి కాసులు, గోవిందు, సిద్ధ, లోవరాజు పాల్గొన్నారు.

శంఖవరం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం.రాజశేఖర్ పెదమల్లాపురంలోని అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వరహాలు, జర్త మసలయ్య, బాలరాజు, దొంగబ్బాయి, నూకరాజు, లక్ష్మణ్, అప్పలకొండ, హెచ్ఎం కె.రాంబాబు పాల్గొన్నారు.

రౌతులపూడి పెట్రోల్ బంక్ సెంటర్‌లో అల్లూరి విగ్రహానికి సిపిఎం జిల్లా నాయకులు ఎం.రాజశేఖర్, ఎస్ఎఫ్ఐ నాయకులు పి.వరహాలు, ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంటిమల సత్తిబాబు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు

ఏలేశ్వరం సిపిఎం కార్యదర్శి పాకలపాటి సోమరాజు భద్రవరం, ఏలేశ్వరంలో అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సిఐటియు నాయకుడు పిల్లా రాంబాబు, గండి వెంకట్రావు, రౌతు సత్యనారాయణ, బత్తుల వీర్రాజు, గుగ్గిరాల రాంబాబు, బాలా త్రిపుర సుందరి ఉన్నారు.

ప్రత్తిపాడు సిఐటియు ఆధ్వర్యంలో ప్రత్తిపాడు మెయిన్ సెంటర్‌లోని అల్లూరి విగ్రహానికి అల్లాడి లక్ష్మి, కొమరగిరి కృష్ణ పూల మాలలు వేసి నివాళులర్పించారు. సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి రొంగల ఈశ్వరరావు మాట్లాడారు. గనిలక్ష్మి, వెంకటలక్ష్మి, బి.శ్రీను, డి.తాతయ్య, గంగరాజు, జి.సత్యనందం తదితరులు పాల్గొన్నారు.


కాకినాడలో అల్లూరికి నివాళులర్పిస్తున్న కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి


సామర్లకోటలో అల్లూరికి నివాళులర్పిస్తున్న ప్రసాదరావు, నాయకులు

పిఠాపురం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉప్పాడ బస్ స్టాండ్ సెంటర్ నుండి ర్యాలీ నిర్వహించి అనంతరం తాహశీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులరిపంచారు. మండల కార్యదర్శి కె.సిద్ధు, లోవరాజు, కావ్య, ప్రకాష్, వెంకటేష్, వివివి.రమణ పాల్గొన్నారు.


పెద్దాపురంలో అల్లూరికి నివాళులర్పిస్తున్న ప్రజా సంఘాల నాయకులు


గొల్లప్రోలులో అల్లూరికి నివాళులర్పిస్తున్న నాయకులు


శంఖవరంలో అల్లూరికి నివాళులర్పిస్తున్న నాయకులు


ఏలేశ్వరంలో అల్లూరికి నివాళులర్పిస్తున్న నాయకులు

రాష్ట్ర పునర్నిర్మాణానికి తొలి అడుగు..

ప్రజాశక్తి-కాకినాడ రూరల్, తాళ్లరేవు

రాష్ట్రాన్ని గాడిలో పెట్టే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు 'సుపరిపాలన తొలి అడుగు' కార్యక్రమాన్ని ప్రారంభించినట్టు ఎంఎల్‌సి పేరాబత్తుల రాజశేఖరం తెలిపారు. పెనుమర్తిలో శుక్రవారం మాజీ ఎంఎల్ఎ పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు ప్రచారం చేపట్టారు. వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పాలన పూర్తిగా విధ్వంసకరంగా మారి, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని విమర్శించారు. అన్ని రంగాలూ నష్టపోయాయని, అభివృద్ధి ఆగిపోయిందని, ప్రజల ఆత్మవిశ్వాసం కోల్పోయిందని తెలిపారు. సిఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రానికి కొత్త దిశ, కొత్త ఆశ వెలుగులు కనిపిస్తున్నాయన్నారు.

తాళ్లరేవు కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు చేసిన అభివద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించే సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో విస్తతంగా నిర్వహించారు. కోరంగి పంచాయతీ దిండిలో మాజీ జెడ్‌పిటిసి సభ్యురాలు పొన్నమండ రామలక్ష్మి, అమలాపురం పార్లమెంటరీ బిసి నాయకులు వాడ్రేవు వీరబాబు, కొప్పిశెట్టి చంటి తదితరులు ఇంటింటికి వెళ్లి ప్రజలతో మాట్లాడారు. అనంతరం సీతారామపురంలో టేకుమూడి సత్యనారాయణ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. పటవల పంచాయతీ రాఘవేంద్రపురంలో మాజీ ఎంఎల్‌సి చిక్కాల రామచంద్రరావు పాల్గొన్నారు.

బంగారు కుటుంబాలను తయారు చేయాలి

ప్రజాశక్తి - జగ్గంపేట

ప్రతి మండల అధికారీ రెండు కుటుంబాలను దత్తత తీసుకుని బంగారు కుటుంబాలుగా తయారు చేయాలని జగ్గంపేట ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ సూచించారు. శుక్రవారం జిల్లా గృహ నిర్మాణ శాఖ పీడీ, నియోజకవర్గ ప్రత్యేకాధికారి ఎన్‌వివి.సత్యనారాయణ అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో నియోజకవర్గంలోని అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంఎల్ఎ మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలను ఎంపిక చేసుకుని, ఆ కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు అందించే భాధ్యత వారు తీసుకోవాలన్నారు. జగ్గంపేటలో రెండు కుటుంబాలను దత్తత తీసుకున్నట్టు ఎంఎల్ఎ ప్రకటించారు. పీడీ సత్యనారాయణ మాట్లాడుతూ నియోజకవర్గంలోని మండల అధికారులు దత్తత తీసుకునే 96 కుటుంబాలను త్వరితగతిన ఎంపిక చేసుకోవాలన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ

నేరాలు ఘోరాలు

యువకుడు దారుణ హత్య

ప్రజాశక్తి - సామర్లకోట

మండలం పి.వేమవరంలో యువకుని దారుణ హత్య కలకలం రేపింది. ఒక యువతితో నడిపిన ప్రేమ వ్యవహారమే ఈ హత్యకు దారి తీసిందని తెలుస్తోంది. పోలీసులు తెలిపిన వివరాలివి.. గ్రామానికి చెందిన నొక్కు కిరణ్ కార్తీక్ (19) అదే గ్రామానికి చెందిన కృష్ణ ప్రసాద్ సోదరితో ప్రేమ వ్యవహారం నడుపుతున్నాడనే కోపంతో కార్తీక్‌ను గత నెల 24న రాత్రి కృష్ణ ప్రసాద్ పార్టీకని పిలిచాడు. పి.వేమవరం పక్కనే ఉన్న బ్రహ్మానందపురంలో ఒక లేఅవుట్లో స్నేహితుని సాయంతో కిరణ్‌ను గొంతు నులిమి హత్య చేసి శవాన్ని అక్కడే మట్టి గుట్టల మధ్య పాతి పెట్టి పరారయ్యారు. గత నెల 26న తన కుమారుడు కిరణ్ ఆచూకీ కనిపించడం లేదని తండ్రి వెంకటరమణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు విచారణ చేపట్టారు. పది రోజుల తరువాత నిందితులు కృష్ణ ప్రసాద్, దూలపల్లి వినోద్ స్థానిక విఆర్ఒ వద్ద హత్యా నేరం అంగీకరించి లొంగిపోయారు. పోలీసులు నిందితులను శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. వారిని సంఘటనా స్థలానికి తీసుకెళ్లి కిరణ్ మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిర్వహించారు. సిఐ ఎ.కృష్ణ భగవాన్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కట్నం వేధింపులపై కేసు నమోదు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

అదనపు కట్నం తేవాలంటూ భార్యను వేధిస్తున్న భర్త, అత్తమామలపై పోలీసులు కేసు నమోదు చేశారు. వారి వివరాలు ప్రకారం మండలంలోని మెర్లపాలెం గ్రామానికి చెందిన నిచ్చిన కోళ్ల రాజేశ్వరికి గ్రామానికి చెందిన నిచ్చిన కోళ్ల రామాంజనేయులుతో పెద్దల సమక్షంలో వివాహం జరిగింది. వివాహ సమయంలో కట్న కానుకలతో పాటు లాంఛనాలు అందజేశారు ఇటీవల కాలంలో భర్త రామాంజనేయులతో పాటు, అత్తమామలు అదనపు కట్నం తేవాలంటూ తరచూ వేధిస్తున్నారు. వీరు వేధింపులు తట్టుకోలేక శుక్రవారం స్థానిక స్టేషన్లో ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎస్.రాము తెలిపారు.

విద్యుదాఘాతానికి బాలిక మృతి

ప్రజాశక్తి- కొవ్వూరు

ధర్మవరంలో శుక్రవారం విద్యుదాఘాతానికి గురై జొన్నకూటి సౌమ్య (14) మృతి చెందింది. కరెంటు స్తంభం నుంచి ఇంటికి వచ్చే సర్వీస్ వైర్లు కిందికి వేలాడుతున్నాయి. సౌమ్యకు ఈ వైర్లు తగిలడంతో విద్యుదాఘాతానికి గురై మృతి చెందింది. వెంటనే కుటుంబ సభ్యులు గుర్తించి కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా పరిస్థితి విషమించడంతో మార్గమధ్యలో మృతి చెందింది. విద్యుత్ వైర్లు ప్రమాదకరంగా ఉన్నాయని పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులకు తెలియజేసినప్పటికీ పట్టించుకోలేదని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రూరల్ ఎస్ఐ కె.శ్రీహరిరావు కేసు నమోదు చేశారు.

తండ్రి మందలించాడని ఆత్మహత్య

ప్రజాశక్తి - ఆలమూరు

తండ్రి మందలించాడని మనస్తాపంతో కుమారుడు కాలువలో దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన శుక్రవారం వెలుగు చూసింది. ఎఎస్ఐ సూర్యచంద్రరావు తెలిపిన వివరాలు ప్రకారం చెముడులంకకు చెందిన మీసాల ఆదినారాయణ రెండ కుమారుడు శివప్రసాద్(17) రావులపాలెం జూనియర్ కాలేజీలో ఇంటర్ చదువుతున్నాడు. శివప్రసాద్ కాలేజీకి సరిగా వెళ్లడం లేదని తండ్రి మందలించాడు. దీంతో మనస్తాపానికి గురైన విద్యార్థి రాత్రి ప్రధాన డెల్టా కాలువలోకి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. శివప్రసాద్ కనపడకపోవడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. శుక్రవారం మూలస్థానం వద్ద ప్రధాన కాలువలో శివప్రసాద్ మృతదేహం లభ్యం అయింది. మృతదేహాన్ని మండపేట ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించి, అనంతరం కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ ఘటనను తెలుసుకొని సమయానికి అటుగా వెళుతున్న ఎంఎల్ఎ బండారు సత్యానందరావు వెంటనే అక్కడ ఆగి మృతుడి కుటుంబ సభ్యులతో మాట్లాడి ఓదార్చారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉండాలని, స్థానిక కూటమి నాయకులకు సూచించారు.

పేకాట శిబిరాలపై పోలీసుల దాడి

ప్రజాశక్తి - ఆలమూరు

సిఐ సిహెచ్.విద్యాసాగర్‌కి వచ్చిన సమాచారం మేరకు స్థానిక పోలీసుస్టేషన్ సిబ్బందితో కలిసి చొప్పెల్ల, మూలస్థానం శివారు ప్రాంతాలలో ఏర్పాటు చేసిన పేకాట శిబిరాలపై శుక్రవారం దాడులు నిర్వహించారు. ఈ దాడిలో ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ. 2760 నగదును స్వాధీనం చేసుకుని, పేక ముక్కలను సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ సూర్యచంద్రరావు పాల్గొన్నారు.

14 కేజీల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి- గోకవరం

గోకవరంలో బైక్‌లు చోరీ చేస్తూ, గంజాయిని రవాణా చేస్తున్న ముగ్గురిని అరెస్టు చేశామని వారి నుంచి 14 కేజీల గంజాయి, 16 బైకులను స్వాధీనం చేసుకున్నామని పోలీసులు తెలిపారు. గోకవరం పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో నార్త్ జోన్ డిఎస్‌పి వి.శ్రీకాంత్ ఈ వివరాలను వెల్లడించారు. కొంత కాలంగా మండలంలోని కొత్తపల్లి, గోకవరం గ్రామాలకు చెందిన కొంత మంది యువకులు చెడు వ్యసనాలకు బానిసయ్యారన్నారు. రాజమండ్రి పరిసర ప్రాంతాలకు చెందిన కొంతమంది యువకులతో కలిసి గంజాయి కోసం ఇళ్ల బయట పార్కింగ్ చేసిన మోటార్ సైకిళ్లు చోరీ చేస్తున్నారన్నారు. ఈ వాహనాలను ఏజెన్సీ ప్రాంతాల్లో గంజాయికి మారకం చేస్తున్నారన్నారు. వీరిపై పోలీసులు నిఘా ఉంచారన్నారు. శుక్రవారం ఎస్ఐ పవన్‌కుమార్ సిబ్బందితో గోకవరం శివారు కొత్తపల్లి రోడ్డు బాపనమ్మ తల్లి గుడి దగ్గర వాహనాల తనఖీ చేపట్టారన్నారు. కొత్తపల్లి నుంచి గోకవరం వైపుగా రెండు బైకులుపై వస్తున్న నలుగురు యువకులను ఆపడానికి ప్రయత్నం చేయగా, వారు తప్పించుకుని పారిపోయే ప్రయత్నం చేశారని తెలిపారు. ఎస్ఐ సిబ్బందితో వెంబడించి వారిని పట్టుకున్నారన్నారు. ముగ్గుర్ని అదుపులోకి తీసుకున్నారని, ఒక వ్యక్తి పరారీలో ఉన్నాడన్నారు. వీరి నుంచి రెండు బైకులు 14 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. వారిని విచారించగా కామరాజుపేట శివారు చెక్ పోస్టు పక్కన వాటర్ పైప్ లైన్ బ్రిడ్జి కింద దాచి ఉంచిన 14 మోటార్ బైక్‌లను స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేశారన్నారు. ఈ సమావేశంలో కోరుకొండ సిఐ సత్యకిషోర్, గోకవరం ఎస్ఐ పవన్‌కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

యానాం వార్తలు



నివాళులర్పిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు, స్థానికులు

ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి

ప్రజాశక్తి - యానాం

అల్లూరి సీతారామరాజు జయంతిని, స్వామి వివేకానంద, పింగళి వెంకయ్య వర్ధంతిని సమాచార శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఫెర్రీ రోడ్‌లో ఉన్న వారి విగ్రహాలకు ప్రాంతీయ పరిపాలనాధికారి ఆర్.మునిస్వామి, మున్సిపల్ కమిషనర్ బుద్ధి అఖిల్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐ అడలరసన్, ట్రాఫిక్ ఎస్ఐ నూకరాజు, దాట్ల దేవదానం రాజు తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎంఎల్ఎ అశోక్

గృహ నిర్మాణ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి ప్రభుత్వం స్లమ్ క్లియరెన్స్ బోర్డు ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా గృహ నిర్మాణ లబ్ధిదారులకు శుక్రవారం స్థానిక ఎంఎల్ఎ కార్యాలయం వద్ద గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ చెక్కులు పంపిణీ చేశారు. ఆఖరి విడతగా సుమారు రూ.10 లక్షల 90 వేలలకు సంబంధించిన చెక్కులను ఆయా లబ్ధిదారులకు అందజేశారు. ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు ఒరిజినల్ పట్టాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పుదుచ్చేరి స్లమ్ క్లియరెన్స్ బోర్డు జెఇ భాస్కర్ సిబ్బంది పాల్గొన్నారు.

చేపల వ్యాపారులకు గొడుగుల పంపిణీ

ప్రజాశక్తి - యానాం

శ్రీ వినాయక చేపల వర్తక సంఘం సభ్యుల కోరిక మేరకు చేపల వ్యాపారస్తులకు పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు శుక్రవారం గొడుగులు పంపిణీ చేశారు. ఎండకి వర్షానికి రక్షణ కోసం అడిగిన వెంటనే గొడుగులు ఏర్పాటు చేసిన మల్లాడికి ఈ సందర్భంగా వ్యాపారులు, సంఘ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



రామవరంలో సమస్యలను డిపిఒకు వివరిస్తున్న వెంకటేశ్వరరావు

పారిశుధ్య నిర్వహణపై దృష్టి పెట్టండి

ప్రజాశక్తి - జగ్గంపేట

పారిశుధ్య నిర్వహణపై దృష్టి పెట్టాలని జిల్లా పంచాయతీ అధికారి వి.రవికుమార్ పంచాయతీ కారదర్శులను ఆదేశించారు. శుక్రవారం మండలంలోని రామవరం, రాజాపూడి, వెంగయమ్మపురం, మల్లిశాల, జగ్గంపేట గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ పనులను ఆయన పరిశీలించారు. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పారిశుధ్యంపై నిర్లక్ష్యం వద్దన్నారు. ఆయన వెంట ఎంపిడిఒ ఎవిఎస్.చంద్రశేఖర్, ఇఒపిఆర్‌డి సూర్య భాస్కరరావు ఉన్నారు.

డెంగీపై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి - జగ్గంపేట

రాజపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ఎన్.పూజ, ఎం.మురళి ఆధ్వర్యంలో శుక్రవారం డెంగీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న వసతి గృహాల్లో ఐఆర్ఎస్ స్ప్రేయింగ్ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చెన్నయ్య, గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపల్ క్లారిస్, ఎస్‌యుఒ సత్యనారాయణ, ఎంపిహెచ్ఇఒ ఉమామహేశ్వరరావు, హెచ్ఎస్.శంకర్, సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహ సంక్షేమాధికారి ప్రభాకరరావు, జగ్గంపేట పంచాయతీ జి.శివ, హెల్త్ కేర్ సిబ్బంది పాల్గొన్నారు

మాక్ డ్రిల్ అప్రమత్తతకు దోహదం

ప్రజాశక్తి - సామర్లకోట

అత్యవసర పరిస్థితుల్లో ఉద్యోగులు ఎలా స్పందించాలి, ప్రమాదాల నుండి ఎలా బయటపడాలనే అంశంపై అవగాహన కల్పించేందుకు మాక్ డ్రిల్ ఎంతగానో దోహదం చేస్తుందని డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణ, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రాంబాబు పేర్కొన్నారు. సామర్లకోట ఎడిబి రోడ్డులోని ఆర్‌ఎకె సిరామిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఫ్యాక్టరీలో అత్యవసర పరిస్థితుల్లో స్పందనలో భాగంగా శుక్రవారం మాక్ డ్రిల్ నిర్వహించారు. డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ జివివిఎస్.నారాయణ, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రాంబాబు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎకె సిరామిక్స్ హెచ్ఆర్ అండ్ అడ్మిన్ హెడ్ టి.నీరజ్ కుమార్, జనరల్ మేనేజర్ రాజిందర్ సింగ్ మాన్ తదితరులు పాల్గొన్నారు.



రమణక్కపేటలో పర్యటిస్తున్న వంగా గీత

రమణక్కపేటలో మాజీ ఎంపీ గీత పర్యటన

ప్రజాశక్తి -యు. కొత్తపల్లి

కాకినాడ మాజీ ఎంపీ వంగా గీత శుక్రవారం రమణక్కపేట గ్రామంలో పర్యటించారు గ్రామస్తులు నిర్వహించిన చండీయాగంలో పాల్గొని ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు ఆనాల సుదర్శన్, కారే శ్రీనివాస్, జెడ్‌పిటిసి గుప్పల తులసి కుమార్, కాజులూరు నేరేల రెడ్డి, జ్యోతుల బాబులు, వాణి, ఎరకం ప్రసాద్ రెడ్డి, శక్తి లోవ మాజీ సర్పంచ్ మెరుగు ఆనందరావు, కాళ్ల గోవిందరెడ్డి పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-కాకినాడ

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని ఎపి వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు డిమాండ్ చేశారు. కాకినాడలో శుక్రవారం నిర్వహించిన ఫెడరేషన్ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. జూన్ 9, 11న జర్నలిస్టుల సమస్యల సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలను చేపట్టామని తెలిపారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు సంబంధించి, అక్రిడిటేషన్ సమస్యలపై నిరసన తెలిపామన్నారు. దేశంలో 14 రాష్ట్రాలలో జర్నలిస్టులకు పెన్షన్ అమలవుతూ ఉంటే తెలుగు రాష్ట్రాలలో పెన్షన్ అమలుకు కార్యరూపం దాల్చలేదని, పెరిగిన మీడియాకు అనుగుణంగా మీడియా కమిషన్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరామన్నారు. దీనిపై సమాచార శాఖ మంత్రిని కలిసి సుదీర్ఘంగా చర్చించామని, దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారన్నారు. సచివాలయంలో జర్నలిస్టు సంఘాల అన్నింటితో ఒక సమావేశం ఏర్పాటు చేసి విధివిధానాలు రూపొందిస్తామని తెలియజేశారన్నారు. గత ప్రభుత్వంలో జర్నలిస్టుల ఇళ్లకు సంబంధించి జిఒ విడుదల అయిందని ఆ జిఒకు సంబంధించి జర్నలిస్టుల ఇళ్ల కోసం అప్లికేషన్‌లు కూడా తీసుకున్నారని, ప్రస్తుత ప్రభుత్వం దానిపై ఇంటి స్థలంతో పాటు ఇల్లు కట్టించే ప్రయత్నంపై కసరత్తు చేస్తోందని మంత్రి తెలిపారన్నారు. అనంతరం ఇటీవల వివిధ ప్రమాదాల్లో గాయపడిన జర్నలిస్టులకు ఆర్థిక సహాయ చెక్కులను అందజేశారు. ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వాతాడ నవీన్ రాజ్, ముమ్మిడి లక్ష్మణ్, అల్లుమల్లు ఏలియా, రామకృష్ణ, ఎండి అధికార్, ఎస్‌కె.మున్ని, శ్రీనివాస్, శ్రీహరి రాజు, బాబి, సత్తిబాబు, జి.శోభన్, డి.శ్రీధర్, బాబూరావు, మల్లేశ్వరరావు, రాజు, వల్లూరి నానాజీ, పుర్రె త్రినాథ్, సత్య, రెడ్డి, స్టాలిన్, లోవరాజు, ప్రవీణ్, రాము, రాంబాబు, కిరణ్‌బాబు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆంజనేయులు

క్రాప్స్ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ

ప్రజాశక్తి - పెద్దాపురం

ఇండియన్ క్రిస్టియన్ డే సందర్భంగా శుక్రవారం క్లాప్స్ ఆధ్వర్యంలో పెద్దాపురంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. స్థానిక హైస్కూల్ వద్ద ప్రారంభమైన ఈ శాంతి ర్యాలీ పెద్దాపురం మెయిన్ రోడ్డు, పలు వీధుల మీదుగా కొనసాగి లూథరన్ హైస్కూల్‌కు చేరుకుంది. అనంతరం లూథరన్ హైస్కూల్ హాస్టల్ విద్యార్థులకు భోజనాలు ఏర్పాటు చేశారు. టవల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్రాప్స్ వ్యవస్థాపకులు, పెద్దాపురం రీజియన్ చైర్మన్ డాక్టర్ లంక పురుషోత్తమ దాసు, జిల్లా వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ సిబిఐ సుకుమార్, వైస్ ప్రెసిడెంట్ ఎల్.జ్ఞానానందం, సెక్రటరీ కె.నాగ శ్రీనివాస్ జిమ్స్, సహాయ కార్యదర్శి డాక్టర్ డిఎస్‌పి.రావు, కోశాధికారి ఎన్.సుకుమార్ సహాయం, కె.విజయ్ కుమార్, జి.చందు స్టీఫెన్, జి.విక్టర్ ప్రేమ సాగర్ పాల్గొన్నారు.



మాక్ డ్రిల్‌లో పాల్గొన్న సంస్థ ఉద్యోగులు, అధికారులు

ప్రయివేటు పాఠశాలలో ఫీజుల దోపిడీని అరికట్టాలి

ప్రజాశక్తి -తాళ్లరేవు

ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజుల దోపిడీ అరికట్టాలని విశ్వజన కళామండలి రాష్ట్ర అధ్యక్షులు వడ్డి ఏడుకొండలు కోరారు. ఒకటో తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేయడమే కాక పుస్తకాలు యూనిఫామ్ విద్యాసామగ్రి సైతం తమ వద్దే కొనాలని నిబంధనలు పెట్టడం చాలా దారుణం అన్నారు. మధ్యతరగతి ప్రజలు ఇటు ప్రైవేటు పాఠశాలలకు పంపలేక, అటు ప్రభుత్వ పాఠశాలలకు పంపలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని కొన్ని స్కూళ్లలో మరుగుదొడ్లు క్రీడా ప్రాంగణాలు లేకుండా పలు పాఠశాలలు నిర్వహిస్తున్నారని ఇది చట్ట విరుద్ధం అన్నారు. ఎంత జరుగుతున్నా అధికారులు మాత్రం అటువైపుకు చూడక పోవడం దారుణం అన్నారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-గొల్లప్రోలు

స్థానిక బాలుర హైస్కూల్లో ఆరోగ్య కేంద్రం వైద్యుడు అమృతరావు ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఎత్తు, బరువు పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ రాష్ట్రీయ బాల స్వస్తిక్ కార్యక్రమం ద్వారా 18 ఏళ్ల లోపు పిల్లల ఆరోగ్యానికి వ్యాధులు, లోపాలు అభివృద్ధి, సమస్యలను ముందుగా గుర్తించి చికిత్స అందించడంపై దృష్టి పెడతామన్నారు ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు ఆనంద్, లక్ష్మి ఎఎన్ఎంలు ఆశాలు పాల్గొన్నారు.

హుస్సేన్‌పురంలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి- సామర్లకోట

మండలంలోని హుస్సేన్‌పురంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. హుస్సేన్‌పురంలోని వంతెన కింద గల ఎస్‌సి కాలనీలో సైలాస్, స్థానిక యూత్ ఆధ్వర్యంలో ఈ వైద్య శిభిరాన్ని సామర్లకోట విజన్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ఎస్.మహోన్నత్ సిబ్బందితో పాటు పాల్గొని సుగర్, బిపి పరీక్షలతో పాటు సాధారణ వ్యాధులకు సంభందించి వైద్య పరీక్షలు జరిపారు. అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. 'ఇండియన్ క్రిస్టియన్ డే'ను పురస్కరించుకుని నిర్వహించిన ఈ వైద్య శిబిరాన్ని మండల పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ టి.బ్లెస్సింగ్ ప్రారంభించారు. ఈ శిబిరంలో 150 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువత నాయకులు కందికట్ల భానుకిరణ్, కోనాల రాజేష్, బరకటి రాజేంద్ర, మహేంద్రాడ బన్నీ, పిల్లా వీరబాబు సేవలందించారు.

952 టన్నుల చెత్త గుర్తింపు

ప్రజాశక్తి - పెద్దాపురం

మండల పరిధిలో చెత్త కుప్పలు, నిరుపయోగంగా ఉన్న చేతి పంపులు, గ్రామాల లింకు రోడ్ల స్థితిగతులపై నిర్వహిస్తున్న పరిశీలనలో భాగంగా ఇప్పటివరకు 952 టన్నుల చెత్తకుప్పలను గుర్తించినట్టు ఎంపిడిఒ డి.శ్రీలలిత తెలిపారు. శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. మండల పరిధిలో 19 ప్రదేశాలలో ఈ చెత్త కుప్పలను గుర్తించామన్నారు. 557 మీటర్ల విస్తీర్ణంలో ఈ చెత్త కుప్పలు ఉన్నాయన్నారు. 241 చేతి పంపులను గుర్తించి వీటిలో 71 పరిశీలించామన్నారు.

మరిడమ్మకు కుంభం సమర్పణ

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురంలోని మరిడమ్మ అమ్మవారి జాతరలో భాగంగా శుక్రవారం తెల్లవారుజామున అమ్మవారికి కుంభం సమర్పించి ఆలయ ద్వారాలు మూసివేసినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ కె.విజయలక్ష్మి తెలిపారు. శుక్రవారం ఆలయ ద్వారాలు తెరుస్తామని తెలిపారు. అమ్మవారి దర్శనానికి వచ్చిన యాత్రికులు బయట నుండే దర్శనం చేసుకోవాలని, శనివారం ఉదయం సంప్రోక్షణ అనంతరం ఆలయ ద్వారాలు యథావిధిగా తెరుస్తారన్నారు.

పాఠశాలలను పరిశీలించిన సమగ్ర శిక్ష అధికారి

ప్రజాశక్తి-గొల్లప్రోలు

స్థానిక జిల్లా పరిషత్ బాలికొన్నత పాఠశాల, బాలుర ఉన్నత పాఠశాల, మండలంలోని కొడవలి పాఠశాలలను కాకినాడ జిల్లా సమగ్ర శిక్ష స్టాటిస్టికల్ అధికారి జోగి రెడ్డి, ఎంఇఒ వెంకట శివప్రసాద్ శుక్రవారం పరిశీలించారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు శాతం, ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్, ఆధార్ లేని విద్యార్థుల వివరాలు, ఆపార్ జనరేషన్, 2024-25లో ఐదో తరగతి పూర్తిచేసిన విద్యార్థులు ఆరో తరగతిలో జాయిన్ అయ్యారా లేదా అని పరిశీలించారు. పాఠ్యాంశ బోధన తరువాత లీవ్ ఆఫ్‌లో ఉన్న సమ్మరీ వీడియోలు విద్యార్థులు చూస్తున్నారా లేదా అకాడమిక్ క్యాలెండర్ ప్రకారం సిలబస్ పూర్తయింది లేనిది విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రాజ్యలక్ష్మి, సూర్య ప్రకాశ్ రెడ్డి, ఊటా స్వామి, సిఆర్‌ఎంటిలు ఆకుల రామకష్ణ, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్ అందజేత

ప్రజాశక్తి - అమలాపురం

అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు అవసరమైన ఆక్సిజన్ కాన్సంట్రేటర్ ను శుక్రవారం అమలాపురం నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకుడు, గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు అందజేశారు. ఆర్థిక ఇబ్బందులతో ఉన్న మురమళ్ళ పశువుల్లంకకు చెందిన పోలిశెట్టి పద్మావతి సమస్యను పలువురు రమణారావు దృష్టికి తీసుకు వచ్చారు. స్పందించిన రమణారావు శుక్రవారం అమలా పురంలోని గుడ్ సీడ్ ఫౌండేషన్ కార్యాలయంలో ఫౌండేషన్ టీమ్ సభ్యుల ద్వారా పద్మావతికి అవసరమైన ఆక్సిజన్ కాన్సంట్రేటర్‌ను అందజేశారు.

ఎంపిడిఒ రాజుకు ఘన సన్మానం

ప్రజాశక్తి - ఆలమూరు

పినపళ్లలో ఇన్‌ఛార్జి డిఎల్‌పిఒ ఎంపిడిఒ ఎ.రాజును ప్రపంచ యోగా దినోత్సవం కార్యక్రమాల్లో ఉత్తమ సేవలకుగాను అవార్డు పొందారు. దీంతో శుక్రవారం సర్పంచ్ సంగీత సుభాష్, ఎంపిటిసి సభ్యుడు పెద్దిరెడ్డి పట్టాభి, ఉప సర్పంచ్ రాణి శ్రీనివాస్, కూటమి నేతలు నామాల సుబ్బారావు, వక్కపట్ల లచ్చిబాబు తదితరులు ఎంపిడిఒ రాజును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కార్యదర్శి పోలరాజు, ఒఎన్‌జిసి అధికా రులు కె.శ్రీకృష్ణ, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాక్ డ్రిల్‌లో పాల్గొన్న సంస్థ ఉద్యోగులు, అధికారులు

క్లోరిన్ లీక్‌పై మాక్ డ్రిల్

ప్రజాశక్తి-కాకినాడ

కాకినాడలోని ఎం.గ్రీన్ ప్రైవేట్ లిమిటెడ్ ఫ్యాక్టరీలో క్లోరిన్ లీక్‌పై శుక్రవారం మాక్ డ్రిల్ నిర్వహించారు. క్లోరిన్ లీక్ అయినప్పుడు లీకేజీని గుర్తించే సెన్సార్ పని విధానం, లీకేజీని ఎలా అరికట్టాలి అనే అంశాలపై ఫ్యాక్టరీలోని ఉద్యోగులు మాక్ డ్రిల్‌ను నిర్వహించారు. క్లోరిన్ పీల్చి గాయపడిన వారికి చికిత్స విధానంపై కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ జివివిఎస్.నారాయణ, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ కె.రాంబాబు, ఎం.గ్రీన్ ప్రైవేటు లిమిటెడ్, కాకినాడ ఫ్యాక్టరీ ప్రతినిధులు సన్నీజాన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పారిశుధ్య పనుల పరిశీలన

ప్రజాశక్తి- రౌతులపూడి

మండలంలోని ఉప్పంపాలెంలో పారిశుధ్య నిర్వహణ పనులను ఎంపిడిఒ శివరామకృష్ణ శుక్రవారం పరిశీలించారు. సీజనల్ వ్యాధుల దృష్ట్యా ప్రజలు చుట్టుపక్కల ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. తద్వారా వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోటి బాబు, నాయకులు వై.రాజా, చినబాబు ఉన్నారు.

నేషనల్ కాన్ఫరెన్స్‌లో చైర్‌పర్సన్ అరుణ

ప్రజాశక్తి - సామర్లకోట

దేశావ్యాప్తంగా ఎంపిక చేసిన మున్సిపల్, కార్పొరేషన్‌లు, మేజర్ పంచాయితీల చైర్మన్, చైర్‌పర్సన్లకు హర్యానాలో నిర్వహిస్తున్నట్టు నేషనల్ కాన్ఫెరెన్స్‌లో సామర్లకోట మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ పాల్గొన్నారు. గురుగ్రామ్‌లో రెండురోజుల చైర్మన్ల కాన్ఫరెన్స్‌లో 'జాతి నిర్మాణంలో పట్టణ, స్థానిక సంస్థల పాత్ర అనే అంశంపై కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమంలో చైర్‌పర్సన్ పాల్గొన్నారు.

59వ రోజుకు సమ్మె

ప్రజాశక్తి - పెద్దాపురం

మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం 59వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న సమ్మె శిబిరంలో ఇంజినీరింగ్ కార్మికులు నిరసన తెలుపుతూ తమ సమస్యలు పరిష్కరించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, వేతనాలు పెంచాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు సుంకర నాగేశ్వరరావు, బాసిన భద్రరావు, వాకాడ భాస్కరరావు, కె.వెంకటరమణ, బొమ్మన రవికుమార్, జి.నాగేశ్వరరావు, ఆకుల రామకృష్ణ, మల్లిపెద్ది భద్రరావు, డి.రాజు, పి.శ్రీను, ఎన్ఎన్.శివకుమార్, జి.సతీష్, అరుణ్, పాపారావు, ఎస్‌కె.బషీర్, ఒ.సోనియా, అయ్యప్ప స్వామి తదితరులు పాల్గొన్నారు.